


హైదరాబాద్ వార్త

# చెరువులపై హైడ్రా ఫోకస్..

**-నీటివనరుల పరిరక్షణ ధ్యేయంగా ప్రణాళికలు**
**-చెరువుల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత**
**-జియో ఫెన్సింగ్, డ్రోన్ టీమ్స్ ఏర్పాటుకు చర్యలు**



గాజుల రామారాం దేవేందర్‌నగర్ చెరువులో వెలిసిన నిర్మాణాలు,



అక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్న డిఆర్‌ఎఫ్ సిబ్బంది

**హైదరాబాద్,ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధిపై హైడ్రా (ఆస్తుల పరిరక్షణ ప్రాధికార సంస్థ ) దృష్టి సారించింది. ఇటీవల నగరంలోని చెరువులు కబ్జాకాకుండా చూడాలని అంతేకాకుండా చెరువుల్లో మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకొని సుందరీకరణ పనులు కూడా చెపట్టాలని జిహెచ్‌ఎంసి, హైడ్రా విభాగాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఈనేపథ్యంలో ఇటీవల కొత్తగా హైడ్రా కమిషనర్‌గా నియమితులైన సినియర్ ఐపిఎస్ అధికారి రంగనాథ్ ముందుగా చెరువల వారీగా అక్రమాల చిట్టాను వెలికితీసు పనిలో పడ్డారు. నగరంలో ఎన్నిచెరువులు ఉన్నాయి. ఎన్ని ఆక్రమణలకు గురయయ్యో తెలుసుకోవడంతోపాటు అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో ఆరాతీస్తున్నారు. రెవెన్యూ అధికారుల నుంచి రికార్డులు సేకరించి ఒక్కోచెరువు వారీగా ఎంత భూమి ఆక్రమణలకు గురైందన్న విషయాన్ని సేకరిస్తున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిలో దాదాపు 2,375 చెరువులు ఉండగా ..జిహెచ్‌ఎంసి పరిధిలో సుమారు 185 చెరవులు ఉన్నాయి. అయితే చెరువుల సుందీకరీకరణ పరిరక్షణలో భాగంగా పలుచెరువల్లో ఇప్పటికే పెన్సింగ్ ఏర్పాటు చేయడంతోపాటు సిసి కెమెరాలతో నిఘాను కూడా అఅధికారులు ఏర్పాటు చేశారు. దీనికితోడు ..ఈవిడిఎం జవాన్లతో సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. అయితే ఇన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ..చెరువుల్లో మురుకు జలాలు ప్రవహించడం, భవన నిర్మాణ వ్యర్థాలు వేయడం ,ఆక్రమణలకు గురికావడం లాంటి చర్యలు బ్రేక్ పడటం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**జలవనరుల పరిరక్షణ ధ్యేయం..**

జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా సమగ్ర ప్రణాళికలు సిద్దం చేస్తుంది. ప్రస్తుతం అమలువుతున్న లేక్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లకు తోడుగా డ్రోన్‌టీంలను రంగంలోకి దింపడంతోపాటు జియో పెన్సింగ్ అలర్ట్ సిస్టం అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తుంది. దీంతో యథాతిధి స్థితిలో ఉన్న జలవనరులను పరిరక్షించడంతోపాటు ఇప్పటివరకు కబ్జా అయిన వాటిపై చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం నగరంలో ఓమోస్తారు వానకురిసినా అనేక ప్రాంతాలు కాలనీలు జలమయమవుతున్నాయి. ఇందుకు కారణం చెరువులు, నాలాలకు కబ్జాకు గురికావడమే..ఎన్నిచర్యలు తీసుకుంటున్నా కబ్జారాయుళ్లు తమపని తాము చేసుకుపోతున్నారు. ఈనేపథ్యంలో వీరికి చెక్‌పెట్టే ఉద్దేశ్యంతో డ్రోన్‌టీమ్స్, జియోపెన్సింగ్ విధానాలు వాడనున్నారు. ప్రాంతాల వారీగా ఏర్పాటు కానున్న డ్రోన్ బృందాలు ప్రతిరోజు తమ పరిధిలోని చెరువులపై నిఘా వేసి ఉంచునున్నారు. క్రమం తప్పకుండా చెరువుతోపాటు పుల్‌ట్యాంక్ లెవల్(ఎఫ్‌టిఎల్) బఫర్ జోన్లు గమనిస్తుంటాయి. వీటి ఫీడ్ హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది అధ్యయనం చేస్తుంటారు. ఎక్కడైనా పూడికతీతకు ప్రయత్నాలు కనిపిస్తే తక్షణం స్పందించి క్షేత్రస్థాయిలో బృందాలను అప్రమత్తం చేయడం ద్వారా చర్యలు తీసుకుంటారు.

**కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలన..**

చెరువుల పరిరక్షణ చర్యల్లో భాగంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గతరెండుమూడు రోజులోగా వివిధ చెరువులను పరిశీలించి వాటి వివరాలను సేకరిస్తున్నారు. ఇటీవల ఎల్బీనగర్‌పరిధిలోని ఫతుల్లాగూడచెరువు అక్రమణలకు గురవుతున్నట్లు పలు ఫిర్యాదుల రావడంతో స్పందించిన కమిషనర్ తమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళిపరిశీలించారు. అలాగే యాప్రాల్, అమీన్‌పూర్, ప్రాంతాల్లో అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా చెరువు ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను పరిశీలించారు. ట్రైసిటీ పరిధిలోని చెరువులఅక్రమణలపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## చెరువులో 52 అక్రమ నిర్మాణాలు కూల్చివేత..

చెరువుల్లో అక్రమనిర్మాణాల కూల్చివేతలను హైడ్రా మొదలుపట్టింది. గాజులరామారం చింతల చెరువు, దేవందర్‌నగర్‌కు సంబంధించిన చెరువుల్లో నిర్మించిన 52అక్రమ నిర్మాణాలను మంగళవారం హైడ్రా అధికారులు తొలగించారు. చెరువుల పునరుద్దరణ చేయడంతోపాటు, నీటివనరుల పరిరక్షణతో, పర్యావరణానికి ముప్పువ వాటిల్లకుండా అధికారులు చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బఫర్‌జోన్‌తో సహా 44.3ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన చెరువు పుల్‌ట్యాంక్ లెవెల్ (ఎల్‌టిఎఫ్) పరిధిలో అక్రమంగా 52నిర్మాణాలను చేపట్టారని.. ఈనిర్మాణాలపై స్థానికల నుంచి ఫిర్యాదుల రావడంతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలు కూల్చివేయించారు.

# డీజిల్..హడల్

**-గ్రేటర్‌లో పెరుగుతున్న డీజిల్ పొల్యూషన్**
**-వాతావరణంలో పెరుగుతున్న నైట్రోజన్ ఆక్సైడ్**
**-గ్రేటర్‌లో 9,100 కి.మీల రోడ్లుండగా..81.22లక్షల వాహనాలు**
**-ఏటా 6-10 శాతం చొప్పున పెరుగుతున్న వాహనాలు**
**-నిత్యం నగరంలో 40లక్షల లీటర్లపైగా డీజిల్ వినియోగం**
**-డొక్కు వాహనాల్లో 70 శాతమే మండుతున్న డీజిల్ పొగతో ఉక్కిరిబిక్కిరవుతోన్న సిటీజనులు**



**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త** గ్రేటర్‌లో డీజిల్ పొగ సిటీజనులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. డొక్కు వాహనాలు విడదల చేస్తోన్న ఉద్గారాల్లో నైట్రోజన్ ఆక్సైడ్ మోతాదు రోజు రోజుకూ పెరుగుతుండడంతో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయి.ఇంజిన్ సామర్థ్యం సరిగా లేని వాహనాల్లో వినియోగిస్తున్న డీజిల్ 70 శాతమే వినియోగం జరుగుతోంది. దీంతో భారీగా పొగ వెలువడుతోంది. ప్రధానంగా ఆర్టీసీ బస్సులు, ట్రక్కులు, కార్లు, జీపులు ఇతర డీజిల్ ఆధారిత వాహనాలు ఈ జాబితాలో ఉన్నాయి.నగరంలో సుమారు 81లక్షల వాహనాలుండగా వీటిల్లో నిత్యం సుమారు 40 లక్షల లీటర్లపైగా డీజిల్, మరో 50లక్షల లీటర్లపైగా పెట్రోలు అవసరం.డీజిల్ ఆధారిత వాహనాలు సుమారు 25 లక్షల వరకు ఉన్నాయి. నగరంలో ఏటా 6 నుంచి 10 శాతం వరకు వాహనాల సంఖ్య పెరుగుతోంది. గ్రేటర్‌లో 9,100 కి.మీల మేర రోడ్లుండగా వాహనాల సంఖ్య 81.22 లక్షలకు దాటింది. ప్రతి కి.మీకి సుమారు 892 వాహనాలు తిరుగుతున్నాయి. వీటిలో కొన్ని వినియోగిస్తున్న డీజిల్ మొత్తం మండకపోవడంతో మిగిలిన నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ధూళికణాలు గాలిలో కలుస్తున్నాయి. మహానగరంలో డీజిల్ వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యంలో ప్రధానంగా నైట్రోజన్ ఆక్సైడ్‌లున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో ప్రతిరోజూ సగటున 63.74 టన్నుల మేర నైట్రోజన్ ఆక్సైడ్‌లు వెలువడుతుంగా గ్రేటర్ నగరంలో 69.51 టన్నులు ఉత్పన్నమౌతున్నట్లు పీసీబీ విడుదల చేసిన తాజా కాలుష్య గణాంకాలు స్పష్టం చేస్తుండటం గమనార్హం.

**నైట్రోజన్ ఆక్సైడ్‌లతో ఉక్కిరిబిక్కిరే..**

-నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత పెరిగితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
-నైట్రోజన్ ఆక్సైడ్లు గాలిలోని ఓలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్ల (వీఓసీ)తో చర్యలొంది భూమిపై ఓజోన్ స్థాయిని పెంచుతాయి.
-ఆమ్ల వర్షాలు, పొగ మంజుకు కారణమవుతున్నాయి.
-మొక్కల ఎదుగుదలను అడ్డుకుంటాయి.
-వీటి తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతంలో దీర్ఘకాలికంగా గడిపితే మనిషి ఊపిరితిత్తుల పొరలు దెబ్బతినే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.
-రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఫలితంగా శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటిస్, ఆస్తమా,దగ్గు తదితర వాటికి దారి తీసే అవకాశముందని స్పష్టం చేస్తున్నారు.
-నిత్యం నగర పర్యావరణంలోకి అతి సూక్ష్మ ధూళి కణాలు (పిఎం2.5), సూక్ష్మధూళి కణాలు (పిఎం10), సల్ఫర్ డయాక్సైడ్,కార్బన్ మొనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు తదితర 40 రకాల కాలుష్య ఉద్గారాలు విడుదలవుతున్నాయి.
-ఇటీవల కాలంలో గతంతో పోలిస్తే నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

**డీజిల్ పొగ..సెగను అరికట్టాలిలా..**

-పదిహేనేళ్లకు పైబడిన వాహనాలను రోడ్డెక్కకుండా చూడాలి.
-భారీగా పొగ వెదజల్లుతున్న వాహనాలను ఆర్టీఏ, ట్రాఫిక్ అధికారులు సీజ్ చేయాలి.
-ప్రతీ వాహనానికి ఏటా కాలుష్య తనిఖీలు విధిగా నిర్వహించాలి.
-గ్రేటర్ పరధిలోని 560 పెట్రోలు బంకుల్లో ఇంధన నాణ్యతపై నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలి. కల్తీ ఆనవాళ్లుంటే బంకులను సీజ్ చేయాలి.

# కాటేదాన్‌లో స్కూల్ బస్సు బోల్తా...

**-9 మంది విద్యార్థులకు గాయాలు**



బోల్తా పడిన స్కూల్ బస్సు దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఓ ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన మంగళవారం కాటేదాన్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనలో 9 మంది చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి.దింతొ పాఠశాల యాజమాన్యం పిల్లలను సమీపంలోని ఆసుపత్రికి తరలించింది. వివరాల్లోకి వెళ్తే, కాటేదాన్ టీఎన్‌జీఓ కాలనీ మణికంఠ హిల్స్‌లోని పయోనీర్ కాన్సెప్ట్ స్కూల్ బస్సు బోల్తా పడింది. బస్సు డ్రైవర్ ఆదిల్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. విద్యార్థులను ఎక్కించుకోవడం కోసం బస్సును వంపుగా ఉన్న ప్రాంతంలో ఆదిల్ నిలిపి ఉంచాడు. స్కూల్ అయిపోవడంతో రోజూలాగే కొందరు పిల్లలు బస్సు ఎక్కగా, రోడ్డు వంపు లోంచి మెల్లగా కదిలిన బస్సుఅదుపుతప్పి ఎదురుగా ఉన్న కారును, విద్యుత్ స్తంభాలనూ ఢీ కొట్టింది. ఆ సమయంలో 30 మందికి పైగా విద్యార్థులు బస్సులో ఉండగా, ప్రమాదం వల్ల 9 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మైలర్‌దేవపల్లి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు. డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ బి.ఓంకార్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా అప్పన్నపేటకు చెందిన ఆకుల మిత్ర చైతన్య, అదే ప్రాంతంలోని నిట్టూరుకు చెందిన మహ్మద్ లతీఫ్‌లు నగరానికి వచ్చి మీర్‌పేటలోని ద్వారకామాయి కాలనీలో ఉంటున్నారని తెలిపారు. ఇదే క్రమంలో నాగోల్ జైపురికాలనీలో గంజాయి విక్రయాలు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి వంద గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం విచారణ చేయగా వీరి ఇంటి నుంచి సుమారు ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు ఎపిలోని సీలేరు నుంచి కిలో రూ.4వేలకు తెచ్చి నగరంలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎక్సైజ్ సిఐ బి.ఓంకార్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు శ్రీనివాసులు, పి.నరేష్‌రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్‌లో ఇరుక్కున్న ముగ్గురు విద్యార్థులు..!

**-కాపాడిన ఫైర్ సిబ్బంది -గంటసేపు హంగామా**

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్‌లో ప్రమాదవశాత్తు ముగ్గురు విద్యార్థులు ఇరుక్కుని తీవ్ర ఇక్కట్లు పడ్డారు. నగరంలోని సెయింట్ మేరి డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు లిఫ్ట్‌లో ఇరుక్కుని ఇబ్బంది పడ్డారు. దీంతో గంటసేపు స్కైవాక్ లిఫ్ట్ నిలిచిపోయి పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని సెయింట్ మేరీ డిగ్రీ కళాశాలకు చెందిన జ్యోతి, వాసవితోపాటు, జాన్సన్ అనే విద్యార్థులు నగరం నుంచి మెట్రో రైలులో వచ్చి ఉప్పల్ చౌరస్తాలో దిగేందుకు లిఫ్ట్ ఎక్కారు. లిఫ్ట్ అకస్మాత్తుగా నిలిచిపోవడంతో గంటసేపు అందులోని ఉండిపోయారు. దీంతో వెంటనే లిఫ్ట్‌లో ఉన్న ఎమర్జెనీ నెంబర్‌కు ఫోన్ చేయగా స్పందించలేదని విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం 100 నెంబర్‌కు డయల్ చేయడంతో ఫైర్ సిబ్బంది వచ్చి కాపాడారని తెలిపారు. ఫైర్ స్టేషన్ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది ప్రత్యేక మిషన్ ద్వారా విద్యార్థులను కాపాడారు. ట్రాఫిక్ పోలీసులు హరికృష్ణ, బాలకృష్ణ వారికి సహకరించారు. విద్యార్థులు లిఫ్ట్‌లో ఇరుకున్న విషయం తెలిసి ప్రజలు అక్కడ గుమిగూడారు. చివరికి విద్యార్థులను లిఫ్ట్ నుంచి బయటకు తీసుకుని రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్కైవాక్ లిఫ్ట్‌లు జరిగ్గా పనిచేయడం లేదని, అందులో ఉన్న నెంబర్‌కు డయల్ చేసినా స్పందించలేదని పేర్కొన్నారు. స్కైవాక్ లిఫ్ట్ ప్రమాదంలో కొంత సేపు ఉప్పల్ చౌరస్తా వద్ద హంగామా చోటుచేసుకుంది.

# విలువలు,నిజాయితీతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి ఆచార్య



సమాచార పూర్వ కమిషనర్ ఆచార్య మాడభూషి శ్రీధర్‌కు 'ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారం'ను అందిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

**చిక్కడపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** విలువలు,నిజాయితీతో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి ఆచార్య జయశంకర్ అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమాచార పూర్వ కమిషనర్ ఆచార్య మాడభూషి శ్రీధర్‌కు 'ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారం'ను అందించి గౌరవించే కార్యక్రమం జరిగింది. పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ పోరాటాన్ని అందిపుచ్చుకుని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య మాడభూషిశ్రీధర్ చేసిన కృషి అభినందనీయమన్నారు. కేంద్ర సమాచార కమిషనర్‌గా సాక్షాత్తు ప్రధాన మంత్రిని కూడా ప్రశ్నించిన ధీశాలి మాడభూషి శ్రీధర్ అని ప్రశంసల జల్లుకురిపించారు. ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ వరంగల్ సికెఎం కళాశాలలో పాఠాలు చెప్పిన అంశాన్ని గుర్తు చేశారు. జనధర్మ పత్రిక ద్వారా ఉద్యమం కోసం అనేక వ్యాసాలు రాయడం జరిగిందని, ప్రొఫెసర్ జయశంకర్ అవార్డు కోసం తనను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో దివంగత, మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రొఫెసర్ జయశంకర్ పురస్కారాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జి.నాగభూషణం,దాసోజు లలిత పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములవ్వాలి

**- డిఎంఎ వి.పి.గౌతమ్**

**- పచ్చదనం ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు**



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటుతున్న డిఎంఎ వి.పి.గౌతమ్.

**నార్సింగి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటాలని డిఎంఎ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమంలో ఆర్‌డిఎంఎ శ్రీనివాస్, చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్ కుమార్, కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. వాటర్ ట్యాంక్‌లలో క్లోరిఫికేషన్, డంపింగ్ యార్డులో చెత్త నుంచి సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానంను పరిశీలించారు. అనంతరం గౌతమ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. అడవుల శాతం తగ్గడం వల్లనే నేడు వాతవరణంలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాతావరణంలోకి ప్రాణవాయువును విడుదల చేసే మొక్కలు తగ్గడం, విషవాయువులను విడుదల చేసే వాహనాల సంఖ్య పెరుగడంతో వాతావరణం వేడెక్కుతుందని, వర్షాలు తగ్గుతున్నాయని, భూగర్భ నీటి మట్టం పడిపోతుందన్నారు. పై అనర్థాలన్నింటికి ఒకే ఒక్క కారణం అడవులు, మొక్కల శాతం తగ్గడమేనని తెలిపారు. ప్రతీ పౌరుడు తమ తల్లిదండ్రులు, బిడ్డల పేర్లపై మొక్కలు నాటి మూడేళ్లు సంరక్షిస్తే అవి మనకు జీవితాంతం ప్రాణ వయువును ఇస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాదమ్మ, రేఖ యాదగిరి, శివారెడ్డి, లక్ష్మీ ప్రవల్లిక, ఆదిత్యరెడ్డి, సునీత, విజేత ప్రశాంత్ యాదవ్, పద్మ, మేనేజర్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌భూములు, ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని వక్ఫ్‌భూములు, ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన వక్ఫ్‌భూముల వక్ఫ్‌భూముల రక్షణ, సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లాలో వక్ఫ్‌కు సంబంధించిన భూముల వివరాలను ప్రొహిబిటెడ్ అర్డర్ బుక్ (పివోబి)రిజిస్టర్‌లో నమోదు చేయాలని వక్ఫ్‌బోర్డు ఇన్స్‌స్పెక్టర్లను ఆదేశించారు. భూముల,ఆస్తుల పరిరక్షణకు బోర్డు ఇన్స్‌స్పెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, జిహెచ్‌ఎంసి అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. వక్ఫ్‌బోర్డు భూములను మండల,డివిజన్, సర్కిల్ వారీగా గుర్తించి సమర్పించాలన్నారు. అన్యాక్రాంతమైన భూముల నుంచి అక్రమణదారులను తొలగించాలని, భూముల వివరాలు అప్డేట్ చేయాలని తెలిపారు. వారం రోజుల్లో వక్ఫ్‌బోర్డు భూముల డేటా ఇవ్వాలని అధికారులను అదేశించారు. ఈసందర్భంగా జిల్లాలో 1785 ఎకరాల వక్ఫ్‌బోర్డు బోములు ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఇలియాస్ అహ్మద్ ,జిహెచ్‌ఎంసి సిటి ప్లానర్ శ్యామ్‌కుమార్ ,అడిషనల్ డిసిపి ఆనంద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏవిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మౌలిక వసతుల కల్పనకు కృషి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరలో మౌళిక వసతుల కల్పనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్టలో ఎంపీ లాడ్స్‌తో నిర్మించిన రెండస్థుల కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా రెవెన్యూ వస్తున్నప్పటికి కేటాయింపుల్లో పూర్తిస్థాయిలో న్యాయం జరుగడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధులు కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బస్తీల్లో రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ అధునీకరంణ వంటి అనేక మౌళిక వసతులను కల్పించాలన్నారు. ఆగస్టు 15 తరువాత హైదరాబాద్ నగర అభివృద్ధి కార్యక్రమాలపై దిశ మానిటరింగ్ కమిటీ హైలేవల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, ఎడ్యుకేషన్, మైనారిటీ వ్యవహారాలు, రైల్వేలు వంటి అంశాలపై చర్చించి నత్తనడకన నడుస్తున్న పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. రవిప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాగేశ్‌రెడ్డి, కార్పొరేటర్ కంది శైలజ. మేకల కీర్త ఇతర నేతలు పాల్గొన్నారు.



కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# గోల్కొండ బోనాల జాతర హుండీ ఆదాయం రూ. 11,32,546

**- 9 పూజల హుండీ లెక్కింపు**



హుండీ డబ్బులను లెక్కిస్తున్న కమిటీ సభ్యులు

**మెహిదీపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త :** గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. ఎనిమిది, తొమ్మిది పూజలకు వచ్చిన భక్తులు హుండీలో వేసిన డబ్బులు 1 లక్షల 17 వేల 165 రూపాయలు వచ్చాయని దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేష్ కుమార్ తెలిపారు. ఇప్పటి తొమ్మిది పూజలు జరుగగా మొదటి, రెండవ పూజకు 2 లక్షల 91 వేల 940, మూడు, నాలుగవ పూజకు 3 లక్షల 91 వేల 205, ఐదు, ఆరు, ఏడవ పూజలకు 3 లక్షల 22 వేల 236, ఎమిది, తొమ్మిదివ పూజకు 1 లక్ష 17 వేల 165 రూపాయలు వచ్చాయి. మొత్తంగా ఇప్పటి వరకు తొమ్మిది పూజలకు గాను 11 లక్షల 32 వేల 546 రూపాయలు వచ్చాయని దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ అధికారులు కమిటీ సభ్యులు ఉన్నారు.

## మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ

**-ఆపేందుకు వెళ్లిన స్నేహితుడిపై మద్యం సీసాతో దాడి**

**దుండిగల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మద్యంమత్తులో ఇరువురు స్నేహితుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గొడవ వద్దంటూ ఆపేందుకు యత్నించిన మరో స్నేహి తుడిపై మద్యం సీసాతో మెడమీద దాడి చేశారు. ఈదాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడిని వైద్యశా లకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన మధు సూదన్(25), సాయి(26), సయ్యద్‌గౌస్(25) ముగ్గురు స్నేహితులు. వీరు కూలీపనులు, ఆటో నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ముగ్గురు స్నేహితులు అప్పుడప్పుడు కలిసి గంజాయి, మద్యం సేవించడం అలవాటుగా మారింది. ఈక్రమంలో సోమ వారం సాయంత్రం గాగిల్లాపూర్‌లోని వైన్‌షాపు వద్ద కలుసుకున్న వీరు మద్యం సేవించారు. మద్యం సేవి స్తున్న సమయంలో మధుసూదన్‌కు, సాయికి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో గొడవలు వద్దంటూ గౌస్ ఇరువురికి నచ్చజెపుతూ ఆపేందుకు యత్నిం చాడు. మద్యం మత్తులో ఉన్న మధుసూదన్ బీర్‌బాటిల్‌తో గౌస్ మెడపై దాడి చేయ డంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచా రం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని గాయపడిన గౌస్‌ను చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం గౌస్‌కు ప్రాణపాయం తప్పి నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మధుసూదన్, సాయిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. కాగా గాగిల్లాపూర్‌లో ఇటీవల కాలంలో గంజాయి క్రయవిక్రయాలు జోరుగా నడుస్తున్నాయని, గంజాయి సేవించి యువత వికృత చేష్టలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు నిఘా పెంచి గంజాయిని కట్టడి చేయాలని, గంజాయి సేవిస్తూ అరాచకాలకు, ఘర్షణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### పాఠశాలలో టైం టేబుల్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించాలి

**యాచారం ఆగస్టు6,ప్రభాతవార్త :**

ప్రాథమిక పాఠశాలలో టైం టేబుల్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించాలని పిఆర్‌టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు కన్యగారి గోవర్ధన్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం యాచారం మండలంలో సభ్యత్వ నమోదును మండల శాఖ అధ్యక్షుడు మహేష్,ప్రధాన కార్యదర్శి యాదగిరి ,అధ్యక్షుడు బోజయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ....ప్రాథమిక పాఠశాలలో పాత పద్ధతిలో టైం టేబుల్‌ను కొనసాగించాలి విద్యార్థులకు పాఠశాలలో 40 నిమిషాలు భోదన సమయం ఎక్కువగా కావడంతో విద్యార్థులు స్ట్రెస్‌కు ఫీలవుతూన్నరని గతంలో ఉదయం 9 నుండి సాయంత్రం 3 : 35 నిమిషాలు వరకు పాఠశాల సమయపాలన ఉండేందని అన్నారు.కానీ ఇప్పుడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4: 15 నిమిషాలకు వరకు నడుపుతున్నారని అన్నారు.విద్యార్థులు సాయంత్రం సమయంలో భాగా మానసికంగా శారీరకంగా స్ట్రేస్‌కు గురై విద్యార్థులు నిరసపడుతున్నారు.కావున ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించి విద్యార్థుల ఆరోగ్యంపై పడ కుండా ప్రాథమిక పాఠశాల సమయాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సీతారం ,రాష్ట్ర బాధ్యులు తిరుమల్లేష్ ,సురేష్, మహేష్,ఐలయ్య,హరి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## జంగయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు

**యాచారం ఆగస్టు6,ప్రభాతవార్త :** గుడుగుంట్ల జంగయ్య అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ అన్నారు.మంగళవారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన గుడుగుంట్ల జంగయనయ అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతదేహంపై మాజీ సరనపంచ్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్,మాజీ ఉప సర్పంచ్ గోపాల్,కాంగ్రెస్ నాయకు లు గాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

### అన్నోజిగూడలో ఘనంగా బంజారాల సీత్ల పండుగ వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో బంజారా కులస్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో మంగళవారం సీత్ల పండుగ వేడుకలు జరుపుకున్నారు. సీత్ల పండుగ వేడుకల సందర్భంగా బంజారాలు భక్తిశ్రద్ధలతో నైవేద్యం తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్‌లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. బంజారాలు భక్తిశ్రద్ధలతో నైవేద్యంతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, గొంగళ్ల మహేశ్ కురుమ, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, రాంసింగ్ నాయక్, కిషన్ నాయక్, బిక్కునాయక్, గోవింద్ నాయక్, అబ్బవతి నర్సింహ, బి. రాజేశ్వర్ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బిజెపి నేత వడ్ల నందు చేయూత

**కోట్‌పల్లి ఆగస్టు 6, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజక వర్గ బీజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు పుట్టిన రోజు సందర్భంగా కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టేబుల్స్, కుర్చీలు, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ డొనేట్ చేశారు. పేద విద్యార్థులకు చదవుకు ఎలాంటి అటంకాలు రావద్దని పేద విద్యార్థుల ఉన్నతమైన చదువుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అందుబాటులో లేనందున బీజెపి పార్టీ మండల అధ్యక్షులు క్రిష్ణ యాదవ్, నాయకులు సిబ్బంది అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు కేక్‌కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్‌చారీ, సీనియర్ నాయకులు శివకుమార్, రాజు, రవి, నరేందర్‌రెడ్డి, మొల్లప్ప, జనార్ధన్, యువ నాయకులు దత్తు, హన్మంతు, అర్జున్, శివకుమార్, సాయికుమార్, ఇమ్రాన్, పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఈనెల 8న రాష్ట్ర వ్యాప్తంగా విధులను బహిష్కరిస్తున్నట్లు షాబాద్ ఎంపీడీవో అపర్ణకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కారోబార్, బిల్‌కలెక్టర్‌లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులకు ప్రత్యేక గ్రాండ్ కేటాయించి పీఆర్సీలో అర్హులుగా గుర్తించాలన్నారు. జీవో నెం.51ని సవరించి 2011జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా అవసర ప్రాతిపదికన ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికి వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో సమ్మెలోకి వెళ్లడానికి వెనుకాడమని అన్నారు.



నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్



ప్రొపెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు



బొంరాస్‌పేట్‌లో ప్రొఫెసర్ జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరవలేనివి

**కొందుర్గు మండలంలో..**

**కొందుర్గు, ఆగస్టు 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన దివంగత ప్రొపెసర్ జయశంకర్ సార్‌ను తెలంగాణ సమాజం ఎప్పుడు మర్చిపోలేరని బీఆర్ఎస్ మండల శృాఖ అధ్యక్షుడు ఎల్గంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం కొందుర్గులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన 90వ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన ఉద్యమానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎదిర రామకృష్ణ , దర్గా రాంచంద్రయ్య, అన్నారం రవీందర్‌గౌడ్, క్రిందిటి ప్రేమ్‌కుమార్, చిప్ప చంద్రశేఖర్, లింగం, శ్రీనివాస్, చెన్నయ్య, శ్రీకాంత్, ఉప్పరి సత్యం, కబీర్ కృష్ణయ్య, శ్రీనాథ్, వెంకటేష్, రాము బేగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...** తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి దాత అయిన ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తహసీల్దార్ కె.రమేష్‌కుమార్ పూలమాలలు వేసి ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం సలహాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివకుమార్, సిబ్బంది, దశరథం, బాబయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, ఆగస్టు 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ సాధనే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమించారని, ఆయన ఆశయాలతో ఏర్పాడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అధోగతి పాలు చేశారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ ఎం.జనార్ధన్, బాదేపల్లి సిద్ధార్థ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, పీసీసీ సభ్యులు బాబర్ ఖాన్, సీనియర్ నాయకులు రఘు, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అచార్య కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ సార్ 84 వ జయంతి వేడుకలను మండల పరిదిలోని నేదునూరు ఉన్నతపాఠశాల అవరణలో విద్యార్థులు, ఉపాద్యాయులు ఘనంగా జరుగపుకున్నారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకటేశం, సురేష్, గ్లోరి, కృష్ణ, కరుణాసాగర్, కౌసల్య, ఫిజికల్‌డైరెక్టర్ యండి అబ్దుల్లా, డా యండి బషీర్ లతో పాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్దసంఖ్యలలో పాల్గోన్నారు.

**షాబాద్ మండలంలో...**

**షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మక్తగూడలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రామస్థులు,చిన్నారులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మండలంలో...**

**మేడ్చల్, ఆగస్టు 6. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయం, మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విగ్రహనికి, మున్సిపాలిటీలల్లో ఆయన చిత్రపటానికి పాలకవర్గ సభ్యులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వసంత లక్ష్మీ, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపికా నర్సింహరెడ్డి, మున్సిపాలిటీల వైస్ చైర్మన్లు రమేష్, ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలీటీల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో...**

**బొంరాస్‌పేట్,అగస్టు 6ప్రభాతవార్త :** తెలంగాణా జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా బొంరాస్‌పేట్ పట్టణ కేంద్రంలోని ఎమ్మార్సీ,ఎంఆర్ఓ ప్రాంగణంలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణా విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ మాట్లాడుతు టీచర్‌గా ప్రొఫెసర్‌గా సామాజికవేత్తగా ఎదిగిన నేపథ్యం సమాజానికి ఆచార్య జయశంకర్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు బాకారం చంద్రశేఖర్,గౌరారం గోపాల్,అనిల్‌కుమార్,విజయలక్ష్మీ,మల్లయ్య,ఎమ్మార్సీ సిబ్బంది ఖలీల్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేనా..



బాధితుల నుండి వివరాలు సేకరిస్తున్న దీపాక్ వైష్ణవ్ బంధువులు,

**ధారూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త;** ధారూర్ మండల కేంద్రంలోని కోన్ని సంవత్సరాల క్రితం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దిపాక్ వైష్ణవ్, అనే వ్యక్తి శ్రీరామ్ జ్యూవేలర్స్ పేరుతో వ్యాపారం ప్రారంభించారు. మండలంలోని పరిసర గ్రామాల నుంచి బంగారు అభరణాలను తాకట్టు పెట్టుకోని వారి అవసరాలకు డబ్బులు ఇచ్చేవారు. అర్డర్‌పై అభరణాలపై నగలు చేయించి ఇచ్చేవాడు మండల వాసులకు దిపాక్ వైష్ణవ్ నమ్మకస్తుడిగా వ్యవహారించి లక్షల రూపాయాలు టర్నోవర్ చేసేవాడు. వ్యాపారంలో నష్టం వచ్చిందని వ్యాపారి దీపక్ వైష్ణవ్ జూన్ నెలలో తిరుపతికి వెళ్తానని చెప్పి ఉడాయించే ప్రయత్నం చేశాడు. ఆందోళనకు చెందినా బాధితులు పోలీసులకు అశ్రయించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సూమారు 60, మంది బాధితులకు సంబంధించిన తాకట్టు పెట్టిన బంగారు అభరణాలను దీపాక్ వైష్ణవ్‌తో మాట్లాడి బాధితులకు పోలీసులు ఇప్పించారు. అభరణాలు తయారు చేయడానికి ఇచ్చిన నగదు ఇవ్వడానికి కొంత సమయం పడుతుందిఅని కుటుంబ సభ్యులు బంధువులు బాధితులతో కోరారు. అయితే పూర్తి స్థాయిలో తన వద్ద డబ్బులు లేవని 40, శాతం వరకు డబ్బులు ఇస్తామని వ్యాపారి తరుపున బంధువులు బాధితులకు హమీ ఇచ్చారు. లేదంటే మాకు సంబంధం లేదని మీరు కేసు పెట్టుకుంటే పెట్టుకోండి అని దాటవేశారు. దీపాక్ వద్ద ఎలాంటి ప్రాపర్టీ లేకపోవడంతో 40, శాతం అయినా తనకు దక్కుతుందని అశగా బాధితులు ఎదురు చూస్తున్నారు. రూపాయి రూపాయి కుడా పెట్టి తమ అవసరాలకు బంగారు అభరణాలు వస్తాయని అశపడిన నిరుపేద రైతులు 40, శాతం అనగానే నిరాశ గురి అయ్యారు. కోర్టు ద్వారా వెళితే తమకు మరింత నష్టం జరుగుతుందేమోనని భయందోళనతో చేసేది ఏమి లేక వచ్చే 40, శాతమైన తమకు దక్కుతుందేమోనని కొంత మంది అశగా ఎదురుచూస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకోని ఇలాంటి వ్యాపారుస్తులను ముందస్తుగా పసిగట్టి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు. దీనిపై పోలీసులకు వివరాలు కోరగా రెండు మూడు రోజుల్లో వ్యాపారికి సంబంధించిన కుటుంబ సభ్యులు వచ్చి 40, శాతం డబ్బులు ఇస్తారని తెలిపారు.

దీపాక్ వైష్ణవ్ మార్కెట్ పోలీసు స్టేషన్‌లో ఉన్నాడా.. లేదా రాజస్థాన్‌లో...

వ్యాపారి దీపాక్ వైష్ణవ్ మోసానికి నష్టపోయిన ఇద్దరు వ్యక్తులు జూలైలో సికింద్రాబాద్ మార్కెట్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మార్కెట్ పోలీసులు దీపాక్ వైష్ణవ్‌ను మహబూబ్ నగర్ జిల్లా కొస్గిలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ మోసపోయిన బాధితులతో కాంప్రమైజ్ అయినా దీపాక్ వైష్ణవ్ రాజస్థాన్‌కు వెళ్ళాడాని పలువురు పేర్కోంటున్నారు. కానీ అతను ఎక్కడన్నాడు అనేది తెలియల్సి ఉంది.

# ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళులు



**చౌడాపూర్ ఆగస్టు6,ప్రభాతవార్త :**

ప్రజా యుద్ధనౌక,తన గళంతో పీడిత,శ్రామిక వర్గాల కోసం,తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ ,మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజలను ఉత్తేజపరచడానికి ఎన్నెన్నో తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ గేయాలను అందించిన కవి గద్దర్ వర్ధంతి సందర్భంగా చౌడాపూర్ మండల కేంద్రంలో పూలే ,అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు. ప్రజా సమస్యలపై,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన పాటలను తూటాలుగా మార్చి ప్రభుత్వాలను సైతం ప్రశ్నించిన వ్యక్తి గద్దర్ అని ప్రజా యుద్ధనౌకగా తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,సలీం,శివకుమార్,శ్రీనివాస్, రామకృష్ణ,బందయ్య, గోపాల్,రమేష్,శ్రావణ్,పాండు, మణికంత,యాదగిరి,నరేష్ ,శ్రీను,రాములు,పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,ఆశావర్కర్స్ యాదమ్మ,జంగమ్మ,యాదమ్మ,జ్యోతి ,మహిళా సంఘాల నాయకులరాలు అలవేలు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## హత్య కేసులలో నిందితుడికి యావజ్జీవ శిక్ష

**-డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కొడంగల్ సీఐ**

**కొడంగల్,అగష్టు 6ప్రభాతవార్త :** ఓ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష పడేలా చాకచక్యంగా వ్యవహరించిన కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ఏకంగా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.మంగళవారం హైద్రాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణా స్టేట్ డీజీపీ జితేందర్ కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందించారు.వివరాల్లోకి వెళితే..విధి నిర్వహణలో నిఖ్ఛచ్చిగా వ్యవహరిస్తు సేవలు అందిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి 2023లో సంగారెడ్డి సీఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ హత్యకేసును చేధించి పరిశోధన అనంతరం సమగ్ర ఆధారాలతో చార్జ్‌షీట్ వేయడం జరిగింది.అనంతరం కేసులో వాదోపవాదాలు విన్న సంగారెడ్డి న్యాయస్దానం నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించిందని తెలిపారు.రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా సీఐ శ్రీధర్‌రెడ్డి ప్రశంసాపత్రాన్ని అందుకోవడం పట్ల సీఐ అంటే ఇలాగుండాలి అంటూ శభాష్ సీఐ అంటూ పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వెంకమ్మగూడ వాసుకి జీవిత ఖైదు

**-సిఐ రామయ్యను అభినందించిన డిజిపి**

**నందిగామ ఆగస్టు 6,ప్రభాతవార్త :** నందిగామ మండలం వెంకమ్మగూడలో 2022 మార్చి ఒకటో తేదిన భార్యను (సరిత) అత్యంత కిరాతకంగా హత్య చేసిన లోకిరి బాలరాజుకు జీవితకాలం జైలు శిక్ష పడిందని అప్పట్లో విధులు నిర్వహించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్య తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అభినందిస్తూ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యకు ప్రశంస పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ...డిజిపి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.కేసు చేధింపులో తనకు అన్నివేళలా సహకరించిన నందిగామ పోలీసు సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య

### ప్రతి ఒక్క ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**కీసర,ఆగస్టు6,ప్రభాతవార్తః**

ప్రతి ఒక్క ఇంట్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో గోపిక్రిష్ణ కాలనీలో త్రాగునీటి సరఫరా, క్లోరినేషన్,ఇంకుడు గుంతల నిర్మాణం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా చూసుకోవాలని,త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయాంచాలన్నారు.ప్రతి ఒక్క ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేసుకోవాలని తెలియజేశారు.దయరాకుంట కట్టను పరిశీలించడంతో పాటు కట్ట నందు వనమహోత్సవంలో భాగంగా చెట్లను నాటడంతో పాటు గోపిక్రిష్ణ కాలనీలో ఇంకుడుగుంతను తొవ్వడం జరిగింది.జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ రేవతి మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు అన్నంరాజు సుమిత్ర,పంగ హరిబాబు,సుర్వి శ్రీనివాస్ గౌడ్,మేనేజర్ చంద్రశేఖర్,నాయకులు అన్నంరాజు సురేష్,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

**కీసర,ఆగస్టు6,ప్రభాతవార్తః**

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోని అయ్యప్ప కాలనీలో మున్సిపల్ సాదారణ నిధులు 12 లక్షల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్దాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీని నంబర్‌వన్ స్దానంలో ఉంచుతానన్నారు.మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు.కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ గోక కళావతి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-పృథ్వి ఎస్టేట్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నందిగామ ఆగస్టు 6,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం మహా యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.మంగళవార నందిగామ మండలంలోని అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ పరిధిలో పృథ్వీ ఏస్టెట్‌లో స్వచ్ఛదనం-పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.మొక్కలతోనే పచ్చదనమని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజీ మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్ గౌడ్,డిఆర్‌డిఏ అధికారి శ్రీలత,మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి,ఎంపిడివో చంద్రపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లే కుమారస్వామి గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్,దేపల్లే శంకరయ్య గౌడ్,గ్రామకార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య,చిందం నర్సింలు,పారిశుధ్య సిబ్బంది,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు,మహిళా గ్రూపు సభ్యులు,వీర్లపల్లి అభిమానులు,పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండలానికి చెందిన 33మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేసి చరిత్రలో నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, జయమ్మవెంకట్‌రెడ్డి, నాయకులు చేవెళ్ల స్వామి, ఖాజామియా పటేల్,రవీందర్‌నాయక్, మహేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, గౌరీశ్వర్, సుభాష్‌రెడ్డి, కిషోర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి,ఆంజనేయులు, జానీ, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



పోచారం అన్నోజిగూడలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.



స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు, కాలనీవాసులు



అధికారులు, నాయకులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



అలియాబాద్‌లోని అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా, మండల స్థాయి అధికారులు, నాయకుల దృశ్యం

# స్వచ్ఛదనం, పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఘట్‌కేసర్ మండలంలో...**

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రజలు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని పచ్చదనం కొరకు మొక్కలు నాటి పెంచాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ హనుమాన్ నగర్‌లో వాటర్ ట్యాంకును మున్సిపల్ అధికారులతో కలిసి శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మీరాలం కుంట కట్టపై ఇన్ఫోసిస్ ప్రతినిధులు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మేనేజర్ అంజన్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, ఇన్ఫోసిస్ ప్రతినిధులు రాజశేఖర్, కార్తీక్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్ పురపాలికలో**

**కొత్తూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని మంగళవారం కొత్తూర్ పురపాలికలో 6,7వార్డులలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్లు వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ జయమ్మజనార్ధనచారి కాలనీవాసులతో కలిసి మంథోనిబాయి మైసమ్మ వద్ద ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వాణి, మున్సిపల్ సిబ్బంది నరసింహ, ఆంజనేయులు, ఏ.శ్రీనివాస్,కృష్ణయ్య,రఘు, నరసింహ, సంజీవ, జంగయ్య, శ్రీనివాస్, ఆర్‌పి ఉమారాణి, ఆర్.పి సబిత, అంగన్‌వాడీ టీచర్ అరుంద, కాలనీవాసులు యాదమ్మ, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

**కడ్తాల్ మండలంలో...**

**కడ్తాల్,ఆగస్టు 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల పార్టీ అధ్యక్షులు బిచ్యానాయక్, మాజీ ఎంపిపి కమ్లిమొత్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ఎంపిడిఓ సుజాత, స్పెషల్ ఆఫీసర్ రామేశ్వరి, సిఐ శివప్రసాద్, నాయకులు భాస్కర్‌రెడ్డి, జాంగిర్ అలీ, వేణుపంతులు, మలేమల్లేష్, బాలరాజ్, శంకర్, యాదగిరిరెడ్డి, కృష్ణ, శేఖర్, నరెందర్, హీరాసింగ్, క్యామ రాజేష్, భానుకిరణ్, ఇమ్రాన్‌బాబా, తులసిరామ్, శ్రీను, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో...**

**శామీర్‌పేట, ఆగస్టు 6, ప్రభాతవార్త :** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సందర్భంగ జిల్లా,మండల స్థాయి అధికారుల బృందం అలియాబాద్ గ్రామంలో పర్యటించింది. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం సందర్భంగ అధికారులు మొక్కలను నాటారు. ప్రజలకు స్వచ్ఛదనం-పచ్చదనంపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఆ తరువాత అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. హైస్కూల్‌ను పరిశీలించి పరిశుభ్రతను పరిశీలించారు.ఎస్సీ కాలనీలో పర్యటించి ఇంటింటికి సరఫరా చేసే ట్యాంక్‌లో క్లోరిన్ శాతాన్ని క్లోరోస్కోప్ ద్వారా పరీక్షించారు. ఆ తరువాత మంగలికుంట చెరువును సందర్శించారు. ఈ సందర్భంగ డిప్యూటీ కలెక్టర్, శామీర్‌పేట మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు మాట్లాడుతూ గ్రామపరిధిలో ఉన్న నీటి వనరులను కలుషితం చేయకుండ చూడాలన్నారు. అక్రమణలకు గురికాకుండ చూడాలని అన్నారు. వర్షం నీటిని వృదాగ పోనివ్వకుండ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ తరువాత చెరువుకట్టపై మొక్కలను అధికారులు నాటారు. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని, పారిశుద్యం అమలు చేయాలని, పచ్చదనం పాటించాలని మొక్కలను విరివిరిగా నాటాలని అధికారులు సూచించారు. దీనికి ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కె.వెంకయ్య, డిఆర్‌డిఓ సాంబ శివరావు, ఎంపిడిఓ మమతాబాయి, ఎఇ పాశుపాయి. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కె.కృష్ణారెడ్డి, కృష్ణ గౌడ్, కె.లింగం, బాలేశ్, ఎఇ ఇరిగేషన్, ఎపిఎం, ఆర్ఐ, ఎఎన్ఎం, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, బిల్‌కలెక్టర్లు, ఎసహెచ్‌జి మహిళా సంఘాల సభ్యులు,పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి : చైర్‌పర్సన్ చెవుల స్వప్న



మొక్కను నాటి నీటిని పోస్తున్న నాయకులు

**హయత్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** సీజనల్‌వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్‌చైర్‌పర్సన్ చామసంపూర్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామంలో పారిశుద్ధ్య అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రోజురోజుకు చెత్త సమస్య పెరిగిపోతోందని, ఇళ్లనుంచి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తఆటోలు, రిక్షాలకు వేయించేలా ప్రచారం చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయడం వల్ల దోమలు పెరిగిపోతున్నాయని తెలిపారు. తద్వార వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. ఐదు రోజుల పాటు కొనసాగే కార్యక్రమంలో వ్యర్థాల తొలగింపు, దోమల నివారణ, చెరువులు సంరక్షణ, నాలాలను శుభ్రం చేయడం, వనమహోత్సవ కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంట్లో మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చామవిజయ్ శేఖర్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, చిరంజీవి, జోర్క శ్రీరాములు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు



విద్యార్థులతో మాట్లాడుతున్న సుజాత, పవన్‌కుమార్ తదితరులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** పాఠశాల తనిఖీ చేసిన డీసీ, కార్పొరేటర్ కొత్తపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాత, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని భోజనం చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని ఫుడ్ పాయిజన్ అవుతున్నాయని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత రెండు మూడు రోజుల నుంచి అన్నంలో పురుగులు వస్తున్నాయని ఉపాధ్యాయులకు, వర్కర్లకు చూపించడం జరిగిందని, పురుగులు వస్తున్నాయని ఒకరిద్దరి విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ కూడా అయిందని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు పురుగుల అన్నం తిని అనారోగ్యానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజేందర్‌రెడ్డి, కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు మంచి రాజేష్, తోట మహేందర్‌యాదవ్, గట్టు మహేష్, లావణ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జయశంకర్ : యాదయ్య

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన మహోన్నత ఉద్యమశిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని హయత్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య పేర్కొన్నారు. హయాత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో జయశంకర్ పోరాటస్ఫూర్తి ఎందరికో ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ యం.మహేందర్, పవిత్ర, భాగ్యలక్ష్మి, దామోదర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి అనిర్వచనీయం: రాఘవాచారి



జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న రాఘవాచారి

**సైదాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణా సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణా రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి ఎల్‌బినగర్‌లోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవాచారి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామదాసు లక్ష్మణాచారి, రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి సతీష్‌చారి, సలహాదారులు గౌరోజు రత్నమాచారి, ప్రచార కార్యదర్శి పెరికెటి నాగరాజు చారి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పోతుకమురి రమేష్‌చారి, పున్నోజు రామకృష్ణ, సిద్ధేశ్వర, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : భాగ్యలక్ష్మి



మొక్కల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని ఎస్‌బిఐ పార్కులు మున్సిపల్ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజలకు మొక్కల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందు తరాలకు చక్కటి పరావ్యరణాన్ని అందించడానికి మొక్కలు పెంచాలన్నారు. అనంతరం విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను పరిశీలించి చుట్టుపక్కల చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార ్యక్రమంలో సిబ్బంది మురళి, కృష్ణ రమేష్, గున్నప్ప, సతీష్, సుభాష్, ముజీబ్, శేఖర్, శ్రీధర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



మహిళ భద్రతపై రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్న డా.శిల్పారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మహిళా భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలో అనునిత్యం ఆడబిడ్డలపై అత్యాచారాలు, అకృత్యాలపై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డా.శిల్పారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అనునిత్యం ఆడబిడ్డలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఒక అత్యాచార సంఘటన మరువక ముందే మరోక చోట వరుస సంఘటనలు జరుగతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తుందన్నారు. వారం రోజుల క్రితం మలక్‌పేటలోని అంధుల హస్టల్‌లో అంధబాలికపై స్కావెంజర్ అత్యాచారానికి ప్పాలడ్డారని, వనస్థలిపురంలో ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సామూహిక అత్యాచారం, ఓయు పిఎస్ పరిధిలో ప్రయాణికురాలిపై ఆర్టీసీ డ్రైవర్ అఘాయిత్యానికి ప్పాలడ్డారని విన్నవించారు. షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీసులు దర్డ్ డిగ్రీ ప్రయోగించారని, నల్లగొండలో శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై అత్యాచారం జరిగిందని తెలిపారు. కొన్ని రోజుల వ్యవధిలోనే సుమారు 20 సంఘటనలు జరిగాయని, రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలు పెరిగిపోయాయని, దీనిపై బిజెపి మహిళా మోర్చ జోక్యం చేసుకుంటే తప్పా చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత కఠినతరం చేసేందుకు అవసరమైన సూచనలు జారీ చేయాలని, ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి మహిళా మోర్చ నేతలు పాల్గొన్నారు.

## యుజిడి సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి



యుజిడి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** గ్రీన్‌పార్క్ కాలనీ ముఖ ద్వారం నుండి రోడ్డు నెం.3 వరకు ఉన్న యుజిడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. జలమండలి డిజిఎం, ఎఇలతో కలిసి మంగళవారం సమస్యను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రోడ్డు నెం.3 వరకు నేటి అవసరాలకు తగ్గట్టుగా నూతన యుజిడి నిర్మాణ చేపట్టడదంతోపాటు కాలనీలోని ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**స్వచ్ఛదనం..పచ్చదనం...** స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం దోమల నివారణ గురించి కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అధికారినగర్‌లో విధ్యార్థులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నీరు నిల్వ ఉండకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసి జకియా సుల్తానా, డిఇ వెంకటేషం, ఎఇ మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



ప్రొ.జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇంజనీర్ నాగేందర్ తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** తెలంగాణ సిద్ధాంతకర్త అచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్, శ్వేతశ్రీ, సాయికిరణ్, ఎఎంసి శ్రీనివాసరావు, ప్రభాకర్‌గౌడ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అచార్య జయశంకర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త అచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** తెలంగాణ సిద్ధాంతకర్త అచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్, శ్వేతశ్రీ, సాయికిరణ్, ఎఎంసి శ్రీనివాసరావు, ప్రభాకర్‌గౌడ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అచార్య జయశంకర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

**హయత్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేఖ విధానాలను అవలంబిస్తూ వారికి సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్ అన్నారు. రావినారాయణరెడ్డి కాలనీలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 50 సంవత్సరాల వయసు దాటిన భవననిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నెలకు 10 వేల రూపాయలు ఇవ్వాలని, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఏఐటీయూసీ మండల ప్రధానకార్యదర్శిగా హరిసింగ్ నాయక్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసరి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా కేతరాజు నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిలు, దాలరాములుతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## తుర్కయాంజల్ మున్సిపాలిటీలో రెండవ రోజు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం




రెండవరోజు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయాంజల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** తుర్కయాంజల్ మున్సిపాలిటీ 22 వార్డు 23వ వార్డు పరిధిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం రెండవ రోజు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మరియు మున్సిపల్ కమిషనర్ కె అమరేందర్‌రెడ్డిలు పాల్గొని హరితహారం చెట్లు నాటారు.అనంతరం కార్యక్రమాలు వార్డు స్థాయిలో ర్యాలీలతో ప్రారంభమై, వివిధ శుభ్రతా కార్యకలాపాలు, ముఖ్యంగా త్రాగునీటి ట్యాంకుల శుభ్రపరిచే పనులు, మొక్కల, పంపిణీ నాటడం కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు కోసికే ఐలయ్య, రమావత్ కళ్యాణ్‌నాయక్, నాయకులు కౌన్సిలర్లు, వార్డు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో దోమల నివారణకు చర్యలు



ఉప్పల్ పెద్ద చెరువులలో గంభుసియా చేపలు వేస్తున్న డిసి అంజనేయులు

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిప్యూటి కమిషనర్ అంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండోరోజు పలు ప్రాంతాల్లో ప్రత్యేక పాగింగ్ నిర్వహణతోపాటు, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. చెత్త వ్యర్థాల తొలగింపు, దోమల నివారణ, చెరువుల సంరక్షణ, నాలాల క్లీనింగ్, వన మహోత్సవం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆగస్టు 5 నుంచి 9వ తేది వరకు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఎఇ నరేష్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



చెక్కు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని టీపీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంపు కార్యాలయం లో మంగళవారం నారాయణగూడకు చెందిన సిహెచ్.అనితకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.60వేల చెక్కును ఉప్పల శ్రీనివాస్‌గుప్త అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కల్చరర్ కమిటీ చైర్‌పర్సన్ అనురాధ పాల్గొన్నారు.

## చంపాపేటలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



చంపాపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

**సైదాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణా సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చంపాపేటలోని ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణా రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, చంపాపేట డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డిలు ఉద్యమ కారులు బైగళ్ల రాము, రామ్ లక్ష్మణ్‌లు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఉమా మహేశ్వర్, బొంబాయి యాదయ్య, జంగయ్య, మేక సురేందర్‌రెడ్డి, కొత్తపేట ప్రభాకర్, కట్ట వెంకటేష్, ఏడ శంకర్, విద్యాసాగర్, సలీం, వసంత, రమాదేవి, విజిత తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చినవారికి వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలి : ఖాజా



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు ఖాజా తదితరులు

**మలక్‌పేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పట్టాలు ఇచ్చినవారికి వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని మంఖాల్-2 డబుల్ బెడ్ రూం లబ్దిదారుల సంక్షేమ సంఘం అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు ఖాజా పేర్కొన్నారు. మలక్‌పేట చాందిని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలక్‌పేట, యాఖుత్‌పురా తదితర ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు లక్కీడ్రాలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పట్టాలు కేటాయించినప్పటికీ డబుల్ బెడ్ రూంలను కేటాయించలేదని వివరించారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సయ్యద్ ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి సలహాదారుగా ఖాజా, సయ్యద్‌అహ్మద్ అలీ, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ అలీ, కార్యదర్శులుగా జావేద్‌ఖాన్ సయ్యద్ మోసిన్, కోశాధికారిగా సులేమాన్‌లు ఎన్నికయ్యారు.

## వీధి కుక్కలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిప్యూటీ కమిషనర్ సుజాత



సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్, చిత్రంలో సుజాత

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కాలనీలలో ఉన్నటువంటి వీధికుక్కలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కుక్కలు వెంట పడుతున్నప్పుడు పరిగెత్తకూడదని వాటిని రాళ్లతో కొట్టడం కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడడము తింటున్నప్పుడు వాటిని భంగం కలిగించడం లాంటివి చేయకూడదని వీధి కుక్కలకు దూరంగా ఉండాలని సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. సత్యనగర్‌కాలనీ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛతనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీధికుక్కల బెడదపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్నటువంటి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలను బయటకు పంపవద్దని, వాటికి తిండిపెట్టడం లాంటివి చేయకుండా ఉండాలని కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే జిహెచ్‌ఎంసి అధికారులకు, లేదా మా దృష్టికి తీసుకురావాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటిచుట్టూ పరిసర ప్రాంతంలో శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రంజిత్, పిఒ విక్రాంత్‌రెడ్డి, డిఈ నీలిమ, సహదేవ్, ప్రేమ్, సత్యనగర్ కాలనీ సెక్రటరీ రమణ, రవీందర్‌రావు, శివరాజ్ పాటిల్, నాయకులు మంచి రాజేష్, గట్టు మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, నిర్వాహకులు

**సైదాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్‌లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చాముండేశ్వరి గురుదత్త పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ గురూజీ బ్రహ్మత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మంగళవారం ప్రారంభమైన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శనివారం వరకు కొనసాగుతాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్‌గౌడ్‌తో పాటు చేగోని మల్లేష్‌గౌడ్, జగదీష్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందు తరాలకు చక్కటి పరావ్యరణాన్ని అందించేందుకు మొక్కలు నాటాలి



మొక్కల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ తదితరులు

**మల్కాజిగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బిజేఆర్‌నగర్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం గురించి కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందు తరాలకు చక్కటి పరావ్యరణాన్ని అందించడానికి మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి దయానంద్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ ఎస్‌ఎఫ్‌ఏ శేఖర్,యాదగిరి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, రోజా రమణి,తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు

**వనస్థలిపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ, కుక్కల పట్ల జాగ్రత్తలపట్ల వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రశాంతినగర్‌లో పర్యటించి దోమల నివారణకు ఎంటమాలజి సిబ్బందిచే మందు స్ప్రే చేస్తూ దోమలు, కుక్కల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు మన పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించాలని ఎక్కడైన వీధి కుక్కలు ఉన్నట్లయితే జిహెచ్‌ఎంసి సిబ్బందికి తెలిపితే వారు పట్టుకొని కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించి వృద్ధి చెందకుండా చూస్తారని తెలిపారు. సందర్భంగా తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ కమిషనర్ జఖియా సుల్తానా, సానిటేషన్ డిప్యూటీ వెంకటేష్, ఎంటమాలజీ ఎఇ మణి, యుబిడి సత్యనారాయణ, డిపిఒ అశ్విన్, సిఒ కృష్ణవేణి, ఎంటమాలజీ, సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర ఆక్సిజన్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆక్సిజన్ వాయువు ఫిల్లింగ్

**హయత్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కరోనా సమయంలో యావత్ దేశం ఎదుర్కొన్న ఆక్సిజన్ సమస్యను దృష్టిలో ఉంచుకుని హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల ప్రజలకు ఉచితంగా ఆక్సిజన్ వాయువును అందిస్తున్నామని రవీంద్ర ఆక్సిజన్‌ప్లాంట్ యాజమాన్యం తెలిపారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కుంట్లూర్ గ్రామపరిధి పల్లవి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఆక్సిజన్ వాయువు అవసరం ఉన్న రోగి కుటుంబ సభ్యులు రోగి ఆధార్ కార్డు, డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌తో పాటు ఖాళీ సిలిండర్‌ను తీసుకువస్తే వారికి ఉచితంగా ఆక్సిజన్ గ్యాస్‌ను నింపి ఇస్తామన్నారు. కరోనాలాంటి భయానక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా అవసరమైన మేర అదనపు ట్యాంకులను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్కెట్లో వేల రూపాయలు వెచ్చించలేని పేదప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో ఉచిత ఆక్సిజన్ గ్యాస్ ఫిల్లింగ్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు.